Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 221 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 09-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## బ్రిక్స్ వేదికగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు.. వాణిజ్య లోటుపై అసంతృప్తి!



- బ్రిక్స్ వర్చువల్ సదస్సులో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగం
- వాణిజ్యంలో పారదర్శకత, న్యాయమైన విధానాలు అవసరమని ఉద్ఘాటన

2లో

## హైదరాబాద్‌లో భారీగా... రద్దయిన రూ.500, రూ. 1000 నోట్ల పట్టివేత



- నారాయణగూడలో పట్టుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు
- కెనరా బ్యాంకు వద్ద ఇద్దరు, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరి అరెస్టు
- మూడు బ్యాగుల్లో రూ. 2 కోట్ల విలువ చేసే రద్దయిన నోట్లు

2లో

## 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ



2లో

# నేపాల్ రక్తసిక్తం

- నేపాల్‌లో రణరంగం.. సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి
- సోషల్ మీడియాపై నిషేధానికి వ్యతిరేకంగా నేపాల్‌లో తీవ్ర నిరసనలు
- ఖాట్మండులో హింసాత్మకంగా మారిన యువత ఆందోళన
- పోలీసుల కాల్పులు.. 9 మంది నిరసనకారుల మృతి, 42 మందికి గాయాలు
- నిషేధంతో పాటు ప్రభుత్వ అవినీతిపై కూడా యువత ఆగ్రహం
- పార్లమెంట్ ముట్టడికి యత్నం.. ఖాట్మండులో కర్ఫ్యూ విధింపు



ఖాట్మండూ : నేపాల్‌లో సోషల్ మీడియాపై ఇటీవల అక్కడి ప్రభుత్వం విధించిన నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కేపీ శర్మ ఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకమైంది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలు కోల్పోగా, 200 మందికిపైగా గాయపడ్డారు. నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి లేఖక్‌రాజీనామా చేశారు. ఆస్పత్రుల నుంచి అందిన సమాచారం ప్రకారం ట్రామా సెంటర్‌లో ఆరుగురు, సివిల్ ఆస్పత్రిలో ముగ్గురు, ఎవరెస్ట్ఆస్పత్రిలో ముగ్గురు, ఖాట్మండూ మెడికల్‌కాలేజీలో ఒకరు, త్రిభువన్ యూనివర్సిటీలో ఒకరు ప్రాణాలు కోల్పోయారని హిమాలయన్‌టైమ్స్ వార్తాపత్రిక కథనం వెల్లడించింది.

రాజధాని ఖాట్మండూలో 'జెడ్ జనరేషన్' యువత భారీ ఎత్తున నిరసనకు దిగింది. పార్లమెంట్ వద్ద బారికేడ్లు తోసుకుని లోపలికి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆందోళన కారులకు, భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేల మంది యువతతో ఖాట్మండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్క చేయలేదు. తన స్నేహితుడి తలలోంచి బుల్లెట్ దూసుకెళ్లడం, అతడు కుప్పకూలడం కళ్లారా చూశానని ఓ యువకుడు రోదిస్తూ వివరించాడు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమే దీనికి కారణమని అతడు మండిపడ్డాడు. %హింసాత్మక సంఘటనల కారణంగా రాజధాని నగరంలో అనేక చోట్ల కర్ఫ్యూ విధించారు. పార్లమెంట్ భవనం పరిసరాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి రాత్రి 10 గంటల వరకు నిషేధాజ్ఞలు విధించారు. జనసంచారం పనికి రాదని, నిరసన ప్రదర్శనలు, సమావేశాలు, గుమికూడదాలు నిషేధమని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ చాబిలాల్ రిజాల్ హెచ్చరించారు. రాష్ట్రపతి భవన్, వైస్ ప్రెసిడెంట్ నివాసం, ప్రధాని కార్యాలయం వద్ద కూడా నిషేధాజ్ఞలు విధించారు. గడువు లోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్ , ఎక్స్, రెడిట్, లింకిన్ వంటి 26 సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా



## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

న్యూఢిల్లీ : భారత ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నేడు (మంగళవారం) జరుగుతుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈసారి పోటీ తీవ్రస్థాయి ముఖాముఖీగా ఉంది. అధికార బిజెపి సారథ్యపు ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా బి సుదర్శన్ రెడ్డి రంగంలో ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయింది. అధికార ఎన్‌డిఎకు గెలిచేందుకు అవసరం అయిన మెజార్టీ ఉంది. అయినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ పరిస్థితి తలెత్తకుండా చూసుకుంటూ బిజెపి అగ్రనేతలు జాగ్రత్తలు వహించారు. పార్లమెంట్ ఉభయసభల సభ్యులు ఎంపిలతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఈ ఎన్నిక జరుగుతుంది. ఎంపిలు తమ ఓట్లను పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ ఆరుగంటలకు ఆరంభమవుతుంది. ఫలితం సాయంత్రం దాటిన తరువాత ఎప్పుడైనా ప్రకటిస్తారు. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక ఎంపీల ఆత్మ ప్రభోధానుసారం జరుగుతుంది. పార్టీల వారిగా తమ ఎంపిలకు విప్‌లు జారీ చేసే అవకాశం ఉండదు. ఎన్నిక కేవలం సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలోనే జరుగుతుంది. ఈ ఎన్నిక ప్రక్రియకు రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఇద్దరు సీనియర్ అధికారులు సహాయకులుగా నియమితులు అయ్యారు. ఎన్‌డిఎ అభ్యర్థిగా ఉన్న సిపి రాధాకృష్ణన్ ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. బిజెపికి, సంఘ్ పరివార్‌కు అత్యంత విధేయుడు. ప్రతిపక్షాలు ఈ సారి తమ వైపు నుంచి అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకుని జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని నిలిపాయి. దీనితో ఈ సారి ఎన్నికకు

మిగతా 2లో

## బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

హైదరాబాద్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందరి ఊహలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర కమిటీలో తనదైన ముద్ర వేసుకున్నారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, ఎం. జయశ్రీ, కొల్లి మాధవి, డాక్టర్ జె. గోపి (కల్యాణ్ నాయక్), రఘునాథ్ రావు, బండ కార్తిక రెడ్డిలకు చోటు దక్కింది. ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎన్. గౌతం రావు, టి. వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమించారు. కార్యదర్శులుగా డా. ఒ. శ్రీనివాస్ రెడ్డి, కొప్పు భాష, భరత్ పర్షాద్, బండారు విజయలక్ష్మి, స్రవంతిరెడ్డి, కరణం పరిణిత, బద్దం మహిపాల్ రెడ్డి, డాక్టర్ తూటుపల్లి రవి కుమార్, కోశాధికారిగా దేవికి వాసుదేవ్, సంయుక్త కోశాధికారిగా విజయ్ సురాన జైన్, ముఖ్య అధికార

మిగతా 2లో

## తలసరి ఆదాయంలో మనమే నెంబర్.1




హైదరాబాద్ : దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. కర్ణాటక, హర్యానాలను అధిగమించి ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుందని చెప్పారు. ఆస్తుల తాకట్టు పెట్టాలని, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని రైతులను ఒత్తిడి చేయవద్దని, బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం2025 -26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. ప్రాధాన్య రంగంలో వార్షిక రుణ ప్రణాళిక రుణ లక్ష్యాల్లో మొదటి త్రైమాసికంలోనే 33.64శాతం సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక

మిగతా 2లో

## తలలేని శంకుస్థాపన




- గోదావరి డ్రింకింగ్ స్కీమ్‌కు మల్లన్న సాగర్‌ను వదిలి దాని తోక గండిపేట దగ్గర శ్రీకారం చుడతారా?

2

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: బిజెపి చీఫ్

2



# నేపాల్ రక్తసిక్తం

అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. క్రమబద్ధీకరణ కోసం వీటిని నిషేధించడమైందని ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టం చేసినా , ప్రజలు మాత్రం ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిగా చివరకు సెన్సార్‌కు దారి తీసిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఒలి ఆదివారం ఒక ప్రకటనలో దేశాన్ని అణగదొక్కే క్రమశిక్షణ రాహిత్యాన్ని,నిర్లక్ష్యాన్ని తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని హెచ్చరించారు. తమ పార్టీ సామాజిక మాధ్యమాలకు వ్యతిరేకం కాదని, అయితే ఈ మాధ్యమాలను అడ్డంపెట్టుకుని వ్యాపారాలు చేయడాన్ని తాము అంగీకరించేది లేదని పేర్కొన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ధన సంపాదన చేస్తున్నారని ఆరోపించారు. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో, విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. మరోవైపు ప్రధాని కెపి శర్మ ఓలీ తాజా హింస నేపథ్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. ఇక విపక్షం మాత్రం 20 మంది మరణానికి కారణమైన ఓలీ పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమాఖ్య నిరసనప్రభుత్వ నిషేధం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు భంగకరమని, రాజ్యాంగం భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది. ఖాట్మండూలోని నడిబొడ్డున మైతీఘర్ మండల పాత్రికేయులు నిరసన పాటించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య డిజిటల్ నేపాల్ పతనాన్ని సూచిస్తుందని కంప్యూటర్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (సిఎఎన్) సునైనా ఘిమిరే విమర్శించారు. సమస్య పరిష్కారానికి భాగస్వాములతో చర్చలు అవసరమని సూచించారు. రాజకీయ నాయకులు, ప్రముఖుల పిల్లలు అవినీతితో సంపాదించిన ధనంతో అన్ని సౌకర్యాలు పొందుతున్నారని ఆరోపిస్తూ యువతో ఒక వర్గం నెపో కిడ్ అనే ఆందోళన చేపట్టింది. వారు కూడా ఈ ఆందోళనల్లో పాలుపంచుకుంటున్నారు.సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతీఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు. సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

ప్రాధాన్యత పెరిగింది. ఎన్‌డిఎ, కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్షాల ఎంపిలు బృందాల వారిగా సోమవారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించాయి. ఓటు వేసే విధానం గురించి వారికి తెలియచేయడం జరిగింది. ఈ క్రమంలో మాక్‌పోల్ నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీదార్లు ఇద్దరూ దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో ఇది మరో ప్రత్యేకతను దారితీసింది. ఎన్నిక ఓటు విధానం గురించి బిజెపి ఆదివారం ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించింది. దీనికి దాదాపుగా అందరు ఎన్‌డిఎ ఎంపీలు హాజరయ్యారని వెల్లడైంది. ఇక గత రెండురోజులుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల ఇంతకు ముందటి వరకూ తటస్థంగా లేదా ఎన్‌డిఎ వైపు మొగ్గు చూపిన ఒకటి రెండు పార్టీలు కూడా మద్దతు వ్యక్తం చేశాయి. ఓటు దశలో అంతరాత్మ ప్రబోధ వైఖరి ఏ పక్షానికి అయినా ఇబ్బందికర పరిణామం తీసుకువస్తుంది. క్రాస్ ఓటింగ్ జరుగకుండా చేసుకునేందుకు ఇరుపక్షాలు యత్నిస్తున్నాయి. ఈ విషయంలో ఎక్కువగా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత ఇప్పుడు ఎన్‌డిఎపైనే ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల దశలో ఘనమైన విజయం ద్వారా మరింత స్ఫూర్తితో వెళ్లాలని బిజెపి భావిస్తోంది. ఇప్పుడు మొత్తం ఓట్లు 781 లోక్‌సభ,రాజ్యసభలలో ఖాళీలను మినహాయిస్తే ఇప్పుడు మొత్తం ఎంపిలు 781 మంది. ఇందులో 543 మంది లోక్‌సభ ఎంపిలు, రాజ్యసభ ఎంపిలు 245 . 392 ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటిస్తారు. లేదా చెల్లుబాటు అయిన ఓట్లలో సగానికి ఎక్కువగా సాధించిన వ్యక్తిని కూడా గెలిచినట్లుగా ప్రకటించవచ్చు. ఓట్లు అయిన ఎంపిలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్లను అందిస్తారు. ఇక ఎంపి తమ ప్రాధాన్యతను తాము ఓటేసే అభ్యర్థి సంబంధిత పేరు ఉన్న కాలమ్ ఎదురుగా నెంబరు 1 అంకె రాసి ఓటేయాల్సి ఉంటుంది. పదాలు ద్వారా తెలిపితే ఓటు చెల్లకుండా పోతుంది. ఉభయసభల బలాబలాల అధికారిక రికార్డుల ప్రకారం చూస్తే మొత్తం 788 సభ్యులతో ఉంది.అయితే ఈ మధ్యకాలంలో ఏర్పడ్డ ఖాళీల క్రమంలో అసలు ఓట్లు 781. రాజ్యసభకు చెందిన 12 మంది నామినేటెడ్ సభ్యులకు కూడా ఓటు హక్కు ఉంది. విజేతగా ప్రకటించేందుకు 391 మెజార్టీ సంఖ్యాబలంగా ఉంటుంది. ఎన్‌డిఎ మొత్తం బలం 425 మంది ఎంపిలు. ప్రతిపక్షానికి ఉన్న బలం 324. కాగా ఎన్‌డిఎలో కానీ , ప్రతిపక్ష కూటమిలో కానీ లేని పార్టీలు కూడా ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. వైఎస్ జగన్ సారథ్యపు వైఎస్‌ఆర్‌సిపి ఈ కోవకు చెందినదే. ఈ పార్టీకి పార్లమెంట్‌లో 11 మంది ఎంపిల బలం ఉంది. ఈ పార్టీ ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. రెండు పార్టీల అభ్యర్థులకు తాము సమాదూరం పాటిస్తున్నట్లు, కెసిఆర్ పార్టీ బిఆర్‌ఎస్, బిజెడిలు ఈసారి ఓటింగ్‌కు హాజరు కారాదని నిర్ణయించుకున్నాయి.

# తలలేని శంకుస్థాపన

హైదరాబాద్: కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ నే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తోందని బి ఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చిల్లర ప్రచారం చేస్తున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారపడి గోదావరి జలాల పథకానికి సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారని చెప్పారు. శంకుస్థాపన చేయాల్సి వస్తే కొండపోచమ్మసాగర్ వద్ద చేయాలి.. లేదా మల్లన్నసాగర్ వద్ద చేయాలని%% కానీ, గండిపేట వద్ద చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలేశ్వరం అయిందన్న వారే గోదావరి జలాలను అక్కడి నుంచి తరలిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు అని తేలిపోయిందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..మల్లన్నసాగర్ దగ్గర శంకుస్థాపన చేస్తే ఇవి కాళేశ్వరం నీళ్ళే కదా అని రైతులు ఎక్కడ ప్రశ్నిస్తారో అని గండిపేట దగ్గర డ్రామా చేస్తున్నారని విమర్శించారు. జ్ఞానం ఉన్న వాళ్లు ఎవరైనా తల దగ్గర శంకుస్థాపన చేస్తారు.. తలా తోక లేనివాని వాళ్లే తోక దగ్గర చేస్తారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత వారమే కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు ఆడి, ఇప్పుడు అదే కాళేశ్వరంలో భాగమైన మల్లన్న సాగర్ నుండి మూసీకి నీళ్లు అనుసంధానం చేస్తున్నార ని విమర్శించారు. రాహుల్ విమర్శించే సిబిఐకి కేసు ఇచ్చడం.. కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి ఉన్న కక్షకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. సిఎం, ప్రభుత్వ వైఖరి అందరికీ అర్థమవుతోందని చెప్పారు. గండిపేటకు తీసుకొస్తున్నది కాళేశ్వరం జలాలా.. కా దా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగమైన మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలను తీసుకువచ్చే పథకానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డికిమల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పే నీతి, నిజాయితీ,దమ్ము ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు. కాళేశ్వరంతో ఇప్పటిదాకా 240 టిఎంసీల నీటి వినియోగం జరిగిందని, 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన అన్నారు. 12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకపోలేదని.. కానీ, కాంగ్రెస్ కూలిపోయిందని అబద్ధాలు చెపుతున్నారని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ ఎత్తిచూపారని చెప్పారు. 20 నెలలుగా బ్యారేజీలు ఎందుకు రిపేరు చేయడం లేదని కూడా అక్బరుద్దీన్ ప్రశ్నించారని గుర్తు చేశారు. మొదటినుంచి లక్ష కోట్ల అవినీతి అని కాళేశ్వరంపై కాంగ్రెస్‌లోని ప్రతి ఒక్కరూ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం మీద చెప్పిన అబద్ధాలను కప్పిపుచ్చుకోవడానికి మల్లన్న సాగర్ దగ్గర కాకుండా గండిపేట దగ్గర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాడని కెటిఆర్ విమర్శించారు. లక్షకోట్ల అవినీతి, కాళేశ్వరం కూలేశ్వరం అన్న ఆరోపణలు చేసిన రేవంత్, ముఖం చెల్లకనే ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఎలాంటి స్టోరేజ్ కెపాసిటీలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, తాము మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టులో 141 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో 15 రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. దీంతో సహజంగానే నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. 2006లో అంచనాలు రూపొందించిన ప్రాణహిత చేవెళ్లకు,2015లో అంచనాలు రూపొందించిన కాళేశ్వరానికి మధ్య తేడా ఉంటుందన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో 1,100 కోట్లతో రూపొందించిన అంచనాలను 7,390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆరోపించారు. అంతేకాదు 16 వేల కోట్లతో పూర్తయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కూడా 1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే హైదరాబాద్ ప్రజలతో కలిసి దాన్ని బిఆర్‌ఎస్ అడ్డుకుంటున్నారు. దీంతో రూటు మార్చిన రేవంత్ రెడ్డి పథకం వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే ఈ పథకాలను మొదలుపెట్టారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్‌లోని మూడు పిల్లర్లను ఇప్పటివరకు ఎందుకు రిపేర్ చేయించడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.94 వేల కోట్లు ఖర్చు అయితే అందులో 4 వేల కోట్లతో నిర్మించిన మొత్తం మేడిగడ్డ బ్యారేజ్‌లో కేవలం 250 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యే 7వ బ్లాక్‌లోని మూడు పిల్లర్ల రిపేర్ చేయవచ్చని చెప్పారు. దాన్ని తామే రిపేర్ చేస్తామని నిర్మాణ కంపెనీ ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కంపెనీనే రిపేర్ చేస్తామంటే ప్రజాధనం వృథా అయ్యే ప్రశ్న ఎక్కడి నుంచి వచ్చిందో రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు.బనకచర్ల కోసమే మేడిగడ్డను బొందపెట్టే కుట్రలకు రేవంత్ తెర తీశాడని ఆరోపించారు. సుంకిశాలలో బ్లాక్ లిస్ట్ చేయాల్సిన ఏజెన్సీకి మళ్లీ రూ.7,400 కోట్ల పనులు అప్పగించారని, ఎందుకు ఆ సంస్థపై అంత ప్రేమ..? అని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాల్సింది పోయి.. రివార్డు ఇస్తారా.. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేస్తే మీకెందుకు మోహమాటం..? అని నిలదీశారు. రూ. వేల కోట్ల ముడుపులు ఢిల్లీకి పంపి సీటును కాపాడుకోవడం తప్ప ఇంకోటి లేదని ఆరోపించారు.హైదరాబాద్ నగరం మొత్తానికి 24 గంటలు తాగునీటిని అందించే బాధ్యత తమది అని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 50 కిలోమీటర్ల మేర రింగ్ మెయిన్ నిర్మాణం చేశామని పేర్కొన్నారు. రాబోయేది మన కెసిఆర్ ప్రభుత్వమే అని.. మిగతా రింగ్ మెయిన్ కూడా తామే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ రింగ్ మెయిన్ ద్వారా గోదావరి, కృష్ణా నీళ్లు తీసుకొచ్చి హైదరాబాద్ మొత్తానికి మరో 500 ఏళ్లయినా నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.12 వేల కోట్ల డ్రగ్స్‌లో సినిమా ఏమైనా ముడుపుల ముట్టాయా..? మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్యకలాపాలు చేసి, నెలల తరబడి పనిచేసే అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కెటిఆర్ తెలిపారు. సిఎంకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా..? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి హోంమంత్రి శాఖ, ఈగిల్ టీం, హైడ్రా టీం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పార్టీలో చర్చించిన తర్వాతే కవిత సస్పెన్షన్‌పై నిర్ణయం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై కెటిఆర్ స్పందించారు. కవిత సస్పెన్షన్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. కవితపై తమ పార్టీ చర్చించి చర్యలు తీసుకుందని, చర్యలు తీసుకున్న తర్వాత ఇక తాను మాట్లాడటానికి ఏమీ లేదని తెలిపారు. కవితపై వేటు అనేది పార్టీ అంతర్గతంగా చర్చించి తీసుకున్న నిర్ణయం అని, ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా తాను దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని తేల్చి చెప్పారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకున్నాక, దాని గురించి మాట్లాడి, విషయాన్ని పొడిగించదలుచుకోలేదని అన్నారు. ఫిరాయింపు ఎంఎల్‌ఎలపై స్పీకర్ వెంటనే వేటు నిర్ణయం తీసుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. పిపిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి కడియం శ్రీహరి అభ్యూదరిలుగా మారి నేరాన్ని అంగీకరించారని, ఈ విషయంలో ఇంకా విచారణ అవసరం లేదని అన్నారు.

# 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, ఇందుకోసం ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కుల సంఘాల నాయకులతో ఈరోజు ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాలను కలుపుకొని, రిజర్వేషన్ల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు.

## తలసరి ఆదాయంలో మనమే నెంబర్.1

సిడి రేషియోను కొనసాగించడం గర్వకారణమని, ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతంగా ఉందని వివరించారు. బ్యాంకులు మరింత సహాయం అందించాలిఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాం కులు మరింత రుణ సహాయం అందించాలని కోరారు. హ్యామ్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో 13,000 కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణానికి ఇది ప్రారంభం అన్నారు. ఇది రాష్ట్రానికి మరింత మౌలిక వసతులు అందించి కొత్త స్థాయికి తీసుకు వెళుతుందని, ఈ ప్రాజెక్టులో బ్యాంకులు చురుకు గా పాల్గొనాలని కోరారు. బ్యాంకులు మరింత దృష్టి పెట్టి, క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కవరేజ్, వర్కింగ్ క్యాపిటల్ రుణాలను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆలోచనలు దృష్టిలో పెట్టుకుని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు.

## బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

ప్రతినిధిగా ఎన్‌వి సుభాష్‌ను నియమించారు.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ మేకల శిల్పారెడ్డిని నియమించారు. యువ మోర్చా అధ్యక్షునిగా గణేష్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా బస్వాపురం లక్ష్మీనర్సయ్య, ఎస్‌సి మోర్చా అధ్యక్షునిగా క్రాంతి కిరణ్, ఎస్‌టి మోర్చా అధ్యక్షునిగా నేనావత్ రవి నాయక్, ఒబిసి మోర్చా అధ్యక్షునిగా గంధమళ్ల ఆనంద్ గౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షునిగా సర్దార్ జగ్‌మోహన్ సింగ్‌ను నియమించారు. ఇదిలాఉండగా రాంచందర్ రావు తన కార్యవర్గంలో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మికి కార్యదర్శిగా అవకాశం కల్పించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సూచించిన బండ కార్తీక రెడ్డికి ఉపాధ్యక్షురాలిగా చోటు కల్పించారు. ఇంకా మరి కొందరికి అవకాశం కల్పించినట్లు సమాచారం. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు బిసి సీనియర్ నాయకుడు, మాజీ హోం మంత్రి టి. దేవేందర్ గౌడ్ తనయుడు టి. వీరేందర్ గౌడ్‌కు ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించారు. పార్టీ రాష్ట్ర కమిటీ కూర్పుకు రాంచందర్ రావుకు చాలా సమయం పట్టింది. పార్టీ కమిటీలో నూతన రక్తం తీసుకుని వచ్చేందుకు ఆయన శ్రమించారు. ఆదివాసీ విద్యావంతులకు, వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట వేశారు. మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, వీరేందర్ గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారు విజయలక్ష్మి తదితరులకు కీలక పదవులు అప్పగించారు. కార్యవర్గం కూర్పులో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం ఇచ్చారు. కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్లు సూచించిన వారికీ ఆయన పదవులు కట్టబెట్టారు. అయితే పాత కమిటీలో చాలా మందిని తొలగించడంతో కొంత మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. పాత కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా ఉన్న బంగారు శృతి, జి. ప్రేమేందర్ రెడ్డికి కమిటీలో చోటు దక్కలేదు. కార్యదర్శిగా ఉన్న డాక్టర్ ప్రకాశ్ రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి దక్కుతుందన్న అందరి అంచనాలు తలకిందులయ్యాయి. అయితే వారి సేవలను మరో రూపంలో వినియోగించుకోవాలని రాంచందర్ రావు భావిస్తున్నారని పార్టీ నాయకులు అంటున్నారు. ఏడెనిమిదేళ్ల తర్వాత మున్నూర్ కాపుల ఉండాలని భావనతో రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించినట్లు స్పష్టం అవుతున్నది. కమిటీ చాలా బాగుందని పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి వెంకట రమణి తెలిపారు. చురుకైన వారికి, ముఖ్యంగా విద్యావంతులకు, బీసీలకు పెద్ద పీట వేశారని ఆయన అభినందించారు.

## బ్రిక్స్ వేదికగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు..

## వాణిజ్య లోటుపై అసంతృప్తి!

ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఈ సవాళ్లను పరిష్కరించడంలో అంతర్జాతీయ వ్యవస్థలు విఫలమవుతున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. బ్రిక్స్ దేశాల నాయకుల వర్చువల్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచ వాణిజ్యంలో న్యాయమైన, పారదర్శక విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) వంటి బహుళపాక్షిక వేదికల్లో సంస్కరణలు తక్షణావసరమని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రపంచ వాణిజ్య సరళి, మార్కెట్ అవకాశాలు ప్రధాన సమస్యలుగా మారాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్మాణాత్మక, సహకార వైఖరి అవసరమని, అనవసరమైన అడ్డంకులను సృష్టించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని హితవు పలికారు. వాణిజ్యేతర అంశాలతో వాణిజ్యాన్ని ముడిపెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ సందర్భంగా, కొన్ని బ్రిక్స్ భాగస్వామ్య దేశాలతోనే భారత్‌కు అత్యధిక వాణిజ్య లోటు ఉందని, ఈ సమస్యకు సత్వర పరిష్కారాలు కనుగొనాలని తాము ఒత్తిడి చేస్తున్నామని ఆయన గుర్తుచేశారు. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్, పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలు, వాతావరణ మార్పుల వంటివి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను తట్టుకోవాలంటే మరింత పటిష్టమైన, నమ్మకమైన సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్పత్తి, తయారీ రంగాలను కొన్ని దేశాలకే పరిమితం చేయకుండా, వివిధ భౌగోళిక ప్రాంతాల్లో వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణల వల్ల 'గ్లోబల్ సౌత్' దేశాలు ఆహారం, ఇంధనం, ఎరువుల భద్రత విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని జైశంకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థల పనితీరులో అనేక లోపాలు బయటపడ్డాయని, అందుకే యూఎన్‌ఎస్‌సీలో సంస్కరణల కోసం భారత్ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తోందని పునరుద్ఘాటించారు. ఈ సంస్కరణల ఆవశ్యకతపై బ్రిక్స్ దేశాలు సానుకూలంగా ఉన్నాయని, ప్రపంచం ఎదుర్కొంటున్న ఈ మార్పు కోసం అందరం కలిసి ఒక బలమైన గొంతుకగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో భారీగా... రద్దయిన

## రూ.500, రూ. 1000 నోట్ల పట్టివేత

హైదరాబాద్ నగరంలో భారీగా రద్దయిన పెద్ద నోట్లు పట్టుబడ్డాయి. తొమ్మిదేళ్ల క్రితం రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంకు వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న మూడు బ్యాగుల్లో తనిఖీలు చేయగా రూ.2 కోట్ల విలువ చేసే రద్దయిన నోట్లు కనిపించాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: బిజెపి చీఫ్

## రాంచందర్ రావు

: పార్టీ కోసం కష్టపడి పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతలో పార్టీ నాయకులు,కార్యకర్తలు వెళ్లి రాష్ట్ర అధ్యక్షుడిని ఆయన నివాసంలో కలిశారు.జిల్లాలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జరుగుతుందని కేంద్రం ఇచ్చే నిధుల గురించి ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు. త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ శ్రేణులకు తెలిపారు. పార్టీ నాయకులు నలగామ శ్రీనివాస్, గాదిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య, బాసంగారి వెంకట్, నల్ల మల్లేష్, దేవులపల్లి మనోహర్, సురేష్, పంజా అశోక్, లక్ష్మణ్ గౌడ్, తిరుపతి రెడ్డి, పెంటయ్య, పోచయ్య, చిక్కుడు చంద్రం, నాయిని సందీప్, నరసింహులు, గుండ్ల జనార్దన్, సంతోష్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## భారత్‌ను చూసి నేర్చుకోండి..

## మోదీ పాలసీపై ఇజ్రాయెల్ నిపుణుడి ప్రశంసలు

అంతర్జాతీయ సంబంధాల్లో 'దేశ గౌరవాన్ని' ఒక ప్యూహాత్మక ఆస్తిగా ఎలా కాపాడుకోవాలో భారత్ నుంచి ఇజ్రాయెల్ పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆ దేశానికి చెందిన ప్రముఖ రక్షణ రంగ నిపుణుడు ఐకి షలోమ్ అభిప్రాయపడ్డారు. మిసగవ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ నేషనల్ సెక్యూరిటీలో సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న ఆయన, 'జెరూసలెం పోస్ట్'కు రాసిన ఒక వ్యాసంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని కొనియాడారు. పాకిస్థాన్‌తో ఘర్షణలు, అమెరికా విధించిన టారిఫ్ వంటి క్లిష్ట సమయాల్లో ప్రధాని మోదీ దృఢమైన వైఖరిని ప్రదర్శించారని షలోమ్ గుర్తుచేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను కూడా మాట్లాడేందుకు నిరాకరించడం ద్వారా, తన దేశ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారనే బలమైన సందేశాన్ని మోదీ పంపారని ఆయన వివరించారు.

సత్యమేవ జయతే



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చెయ్యండి..

## పీడి ఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వినతి పత్రం అందజేత..



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్ జిల్లా: బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పిడిఎస్ యూ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద జిల్లాలోని అనేక విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. ఈ స్కీం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. అయితే, గత కొన్ని నెలలుగా ఈ స్కీం కింద పాఠశాలలకు చెల్లించవలసిన బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యా సంస్థలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఇది విద్యార్థుల విద్యా హక్కును ప్రభావితం చేస్తోంది.ఈ నేపథ్యంలో, "బెస్ట్ అవైలబుల్ స్కూల్" స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేయడం జరిగింది. దానితోపాటు విద్యార్థులు నిర్బంధం లేకుండా తమ విద్యను కొనసాగించగలుగుతారు మరియు పాఠశాలలు కూడా నాణ్యమైన సేవలు అందించగలుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది..

## త్రిబుల్ ఆర్ భూ బాధితులకు న్యాయం చేయాలి.

### -జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతులు.



సత్యమేవ జయతే/హత్నూర: త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరుతూ భారత్ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా కార్యక్రమం ప్రజావాణిలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలేశ్వరం,విద్యుత్ లైన్ ప్రాజెక్టులకు భూములు కోల్పోయామని మళ్లీ త్రిబుల్ ఆర్ కోసం భూములు కోల్పోతున్నామని ఆవేదన చెందారు. రోడ్డు బాధితులకు ప్రభుత్వం నుండి ఇచ్చే నోటీసులో ఉన్న అమౌంట్ సరిపోదని సరైన న్యాయం చేయాలని కోరారు.త్రిబుల్ ఆర్ రోడ్డు భు బాధిత రైతులకు భూమికి భూమి లేదా మార్కెట్ వేల్యూ ప్రకారం నష్టపరిహారం అందించాలన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా వినతిపత్రం ద్వారా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సఘ్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కాసాల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ లో గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుక





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు తమ సొంత నిధులతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద నర్సాపూర్ మండలం నారాయణపూర్, కొండాపూర్, నత్నయపల్లి, మద్దూర్ గ్రామాలలో మరియు నర్సాపూర్ పట్టణంలోని పలు వార్డులలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ మరియు ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.
తల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మేలు చేసే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 2,000 కిట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం 10,000 ప్రోటీన్ కిట్లను పేద మరియు మధ్యతరగతి గర్భిణీ స్త్రీలకు అందజేస్తామని ఆవుల రాజిరెడ్డి గారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం. పోషకాహారం లోపం వల్ల తల్లులు, శిశువులు ఎదుర్కొనే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నాన్ని నిరంతరంగా కొనసాగిస్తాం. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా పెరగాలంటే గర్భిణీ స్త్రీలకు కావాల్సిన ఆహారపదార్థాలు సమయానికి అందించాలి. అందుకే 'మాతృదేవోభవ కానుక'ను శాశ్వతంగా కొనసాగించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు.

# పెన్షన్ పెంచేవరకు వదలం..... కదలం...

# నినాదాలతో కలెక్టరేట్ ముందు మహాధర్నా...

### పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు..

### మల్లికార్జున మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు.





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. 1.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలకు తీవ్రవైకల్యం గల వికలాంగులకు పదిహేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి మరియు హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలిలి
2.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి
3. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలి
వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలి ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలి, మరియు ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.. మరియు ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి, ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి, యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వై ఆర్ డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం మరియు నిధులు కేటాయించి, ప్రారంభించాలి . ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలి ఆయా కారణాల వలన రుణాలు చెల్లించలేఖ పోయిన గ్రూపులను ఆయా అప్పులను మాఫీ చేసి ఆ గ్రూపులను పునరుద్ధరించాలి, అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయాలి, ఆర్థిక సహకారం విషయంగా రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరక అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలి గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విడివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి . వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.5 నుండి 6 లక్షల పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయపరిమితి పెట్టాలి.
ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పనులు ఇవ్వాలి వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షల కు పెంచాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్లో మరియు కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటాట్రైజెడ్ వెహికల్స్ ఇవ్వాలి, అలాగే నెలకు 15 లీటర్లు ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలి.
అంటూ ప్రధాన డిమాండ్లతో సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ల హక్కుల పోరాట సమితి, ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు మహాధర్నా ప్రదర్శన చేసి నినాదాలు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, దుడ్డు రామకృష్ణ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ,
ఎం ఆర్ పి ఎస్, జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున మాదిగ ప్రధాన నాయకత్వం మాట్లాడుతూ అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల మరియు వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో మహా గర్జన కార్యక్రమం నిర్వహించేలోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే రానున్న పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని గుర్తు చేస్తూ.... లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షన్దారుల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వస్తుందని డిమాండ్ లతో వినతి పత్రం.. వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ గారికి ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంజుల రెడ్డి,
మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ ఎం ఆర్ పి ఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభాష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ, ఎం ఎస్ పి, జిల్లా కార్యదర్శి దప్పు మహేందర్ మాదిగ, ఎం ఎస్ ఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్,మహిళ నాయకురాలు పుష్ప రాణి, సునీత, పద్మమ్మ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు భరత్ కుమార్ మాదిగ, అప్పుగల్ల రమేష్, బలరాం, పూడూరు మండల అధ్యక్షులు ఏసు మాదిగ, దోమ మండల ఉపాధ్యక్షులు వెంకట్, వికారాబాద్ మండల ఇన్చార్జులు శ్రీనివాస్ మరియు కిష్టయ్య, నవపేట్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## టెట్ ప్రస్థానం పైపిఆర్టీయు ప్రధాన కార్యదర్శి రాజు ఉపాధ్యాయులు నారాయణఖేడ్ వారి అభిమతం.తాజాగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుతో తెరపైకి వచ్చిన టెట్ అంశం.

సత్యమేవజయతేబినారాయణఖేడ్ఆర్ టి.ఈ 2009 చట్టం అనగా భారత రాజ్యాంగ సవరణ 86 ఆర్టికల్ 21 (%ూ% )ప్రకారంగా 2009 ఆర్టిఈ చట్టం చేయడం జరిగింది. ఈ చట్టాన్ని 35/ 2009 యాక్ట్ గా పిలుస్తారు. ఆర్ టి 2009 చట్టంలోని నాల్గవ అధ్యాయం 23 (1) ప్రకారం టీచర్లకు కనీస అర్హతలు కలిగి, సామర్థ్య నిర్ధారణ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొంది. ఈ పరీక్షనే మనం టెట్ పరీక్షగా పరిగణిస్తాం. అంటే ఇంతకుముందు దీని గురించి ప్రస్తావన లేదు అంటే విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటి నుండి 8వ తరగతి వరకు గల విద్యను ఎలిమెంటరీ విద్యగా అంటే 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థుల వయసు గల వారిని అందించే విద్య, ఎలిమెంటరీ విద్య.ఈవిద్యను రెండు దశలుగా పేర్కొంటారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు బోధించేవారు టెట్ 1 అర్హత పరీక్ష గాను, 6 నుంచి 8 తరగతుల వరకు బోధించేవారు టెట్ 2 వారి సామర్థ్య నిర్ధారణ పరీక్షగా నిర్ధారించి అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.
మన ఉమ్మడి రాష్ట్రంలో మొదటగా జులై 2011లో టెట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. అంటే 2010 కంటే ముందు నియామకమైన టీచర్లకు అనగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదు అని హైకోర్టు ,మరియు విద్యావేత్తలు, అధికారులు భావించి మినహాయింపును ఇవ్వడం జరిగింది. ఆర్ టి ఈ 2009 చట్టం ను 2010 ఏప్రిల్ ఒకటి నుండి జమ్మూ కాశ్మీర్ మినహా భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయడం జరిగింది. అంటే మనం చట్టం అమలుపరిచిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ ద్వారా 2012లో టిఆర్టి ద్వారా , తెలంగాణలో 2017 లో టిఆర్టి ద్వారా 2024లో టెట్ క్వాలిఫై అయిన వారిని టీచర్లుగా నియామకం చేయడం జరిగింది. ఇక్కడ వచ్చిన చిక్కంతా 2017 నోటిఫికేషన్ ద్వారా నియామకం కాబడి ప్రమోషన్ తీసుకున్న టీచర్ల గురించి మాత్రమే, అంటే జీవో ఎంఎస్ నెంబర్ 51 %చీజుజు% ప్రకారం 23 ఆగస్టు 2011న ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకం కాబడిన వారు లేదా ప్రభుత్వాలు అధికారులు నియమించబడిన టీచర్లకు అదే క్యాడర్లో కొనసాగుతూ ఉంటే వారికి టెట్ అవసరం లేదని ఈ జీవో నంబర్ 51 మనకు చెప్తుంది . ఇప్పుడున్న



గందరగోళం అంతా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎవరికి టెట్ అవసరం ఎవరికి అవసరం లేదు అనే అంశం.
1)%=ుజు% 2019 చట్టం రాకముందు అనగా 2010 కన్నా ముందు నియమించబడిన టీచర్లకు టెట్ అవసరమా?2) మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయ నియామకంలో టెట్ తప్పనిసరి నా?3) ప్రమోషన్ రూపంలో నియామకం కాబడిన టీచర్లకు టెట్ తప్పనిసరినా? ఈ విషయాలపై 2014లో ముస్లిం ట్రస్ట్ వారు తమకు తమ పాఠశాలలో టీచర్లను నియమించుకొనుటకు %=ుజు% చట్టం నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టుకు వేయడం జరిగింది. 2017లో మహారాష్ట్ర మరియు తమిళనాడు రాష్ట్రాల హైకోర్టులలో పై అంశాల పైన పిటిషన్ వేయడం జరిగింది. 2017 కేసు నేపథ్యం లో బాంబే హైకోర్టు తీర్పునిస్తూ మైనార్టీలు కూడా తమ విద్య వ్యవస్థలో నియామకానికి టెట్ అర్హత తప్పనిసరి అని పేర్కొంది. అదే కేసు విషయంలో మద్రాసు హైకోర్టు 2019 మరియు 2023లో తీర్పునిస్తూ మైనార్టీల విషయంలో చట్టం వర్తించదని పేర్కొంది. మిగతా నియామకాలలో టెట్ తప్పనిసరి అని పేర్కొంటూ ఇంతకుముందు గల 2020రూల్స్ ను రద్దు చేసింది. ఈ విధంగా గజిబిజి గల తీర్పులపై సుమారు ఇలాంటి 20 కేసులపై సుప్రీంకోర్టు నాణ్యమైన విద్య కొరకు టెట్ అవసరమా అవసరమైతే ఎవరెవరికి అవసరం అని చర్చించి తుది తీర్పును ఇవ్వడం జరిగింది. ఈ తీర్పు ప్రకారం సర్వీసులు ఉన్న అందరూ టీచర్లు టెట్ తప్పనిసరి పాసై ఉండాలని తీర్పునిచ్చింది. ఆర్ టి ఈ చట్టం 2009 సెక్షన్ 23 (2) ప్రకారం నిర్ణీత అర్హత కలిగిన వారినే ఉపాధ్యాయులుగా అంటే టెట్ క్వాలిఫై అయిన వారిని నియమించాలని సూచిస్తుంది. ఒకవేళ కనీస అర్హత లేకపోతే ఐదు సంవత్సరాల లోగా అర్హత సాధించాలని పేర్కొంది. అంటే అంటే సర్వీసులో ఉన్న ప్రతి ఒక్కరూ %ుజు% పాస్ అయి ఉండాలి. కానీ సుప్రీంకోర్టు 20 నుండి 30 సంవత్సరాలు నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి లోపాలను కనబరచకుండా విద్య బోధన చేస్తున్నందుకు వీరికి భారత రాజ్యాంగంలోని ఒక్క 142 ఆర్టికల్ ప్రకారం ప్రత్యేక సడలింపును ఇవ్వడం జరిగింది. అంటే ఇక్కడ నియామకాలు రెండు రకాలుగా జరుగుతాయి 1 డైరెక్ట్ నియమకాలు, 2 ప్రమోషన్ ద్వారా నియామకం ఇందులో తప్పకుండా టెట్ అర్హత కలిగి ఉండాలి. ఒకవేళ రిటైర్మెంట్ ఐదు సంవత్సరాల లోపు ఉంటే వారికి టెట్ నుండి మినాహింపును ఇవ్వడం జరిగింది. టెట్ పాసై లేకుంటే రెండు సంవత్సరాలలో తప్పకుండా టెట్ ఉత్తీర్ణత సాధించాలి.
కానీ మైనార్టీ విద్యా వ్యవస్థలో నియామకాలకు చీఫ్ జస్టిస్ గారి నిర్ణయం లేదా తీర్పు పై ఆధారపడి ఉంటుందని పేర్కొంది అంటే ఇక్కడ 2010 కంటే ముందు నియామకం కాబడి అదే క్యాడర్లో సర్వీసును కొనసాగుతూ ఉంటే వారికి టెట్ అవసరం ఉండదు అని భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 142 పేర్కొంటుంది. కానీ సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు, పాలిత ప్రాంతాలు,%చీజ=ు,ాజ=ు,చీజుజు,=ుజు%, చర్చించి పరిశీలించి తిరిగి పిటిషన్ వేస్తారా లేదా గౌరవ సుప్రీంకోర్టు కోర్టు తీర్పును యధావిధిగా అమలు చేస్తారా వేచి చూడవలసింది. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి ఒకవేళ ప్రైమరీ స్కూల్ టీచర్లుగా నియామకం కాబడిన అంటే 2010 కన్నా ముందు నియామకం కాబడిన %దీ,జున% అర్హత గల టీచర్లు వారు పరీక్ష రాయడానికి వీలు లేదు ఎందుకంటే %దీజున ా+ు% లు %ుజు% పేపర్ 1 రాయాలంటే వారు %ణ,జున% పాస్ అయి ఉండాలి. ఉపాధ్యాయ లోకం దయచేసి ఎలాంటి గందరగోళానికి గురికాకుండా ప్రభుత్వం నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయో చూద్దాం. ఒకవేళ అందరూ తప్పకుండా టెట్ ఉత్తీర్ణత సాధించాలి అంటే ముందుగా %ణజున% పూర్తి చెయ్యవలసివస్తుంది.ఇది అంతా సులభమైన విషయం మాత్రం కాదు.

## వార్డుల వారీగా ఓటర్ల జాబితా రెడీ ఎంపీడీవో శంకర్

సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని ఆయా గ్రామాల ఓటర్ జాబితా రెడీ అయిందని ఎంపీడీవో శంకర్ సోమవారం ఆయా పార్టీ నాయకులతో హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 38 గ్రామాల కాను 16 గ్రామపంచాయతీ పరిధిలో 81 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవగాహన కల్పించాలని ఆయా పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా 42.894 ఓటర్లు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహమ్మద్ యూసుఫ్, ఆయా పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, నాగప్రభు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే



### రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్....





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...సోమవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని ఛాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగింది.అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు..

### తప్పుల తడక 99 జి.వో.ను వెంటనే రద్దు చేయాలి..

### జాతీయ మాలమానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు

### కే. అనంతరాములు.

### జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జీవో నెంబర్ 99 రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి మాల సామజిక వర్గానికి న్యాయం చేయాలనీ కోరడం జరిగింది అనిచి వేస్తున్న తీరు జీవో 99 కు తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99 లో రద్దు చేయాలని ఎస్సీ,మాల, దాని అనుబంద కులాలమైన మేము ఎస్సి, సి, లలో మెరుగైన ప్రయోజనం పొందిన కులం మంటూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ.సి, వర్గీకరణ చేపట్టి మమ్మల్ని ఎస్సి. సి. కేటగిరిలో 3-లో 26 కులాలుగా పొందుపరిచారు వాస్తవానికి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం జనాభా లెక్క ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలి. ఇవి ఏమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ ప్రకారం3 గ్రూపులుగా ఎస్సీ 1 గ్రూపుకు -15 కులాలు కేటాయించి1%( ఒక శాతం) రిజర్వేషన్ను ఎస్సీ 2 గ్రూపుకు -18 కులాలు( మాదిగ9% కేటాయించి) ఎస్సీ గ్రూపుకు -3( మాల)కు 26 కేటాయించి5% రిజర్వేషన్ కేటాయించినారు ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారు ఏప్రిల్ -14,2025న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జీవో నెంబర్. 99 ఎస్సీలలో రోస్టర్ విధానం ఉత్తర్వులు జారీ చేశారు దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్లలో16 ఉన్న మాలలు ప్రస్తుతం22( మహిళ ) పాయింట్ కు మారడం అది కూడా మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్, మెడికల్, పి, హెచ్, డి, ఇతర సీట్లలో అన్యాయం జరుగుతున్నది అట్టి రోస్టర్ విధానాన్ని 99 జీవోను రద్దు పరచి మాలలకు న్యాయం చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది అందుకుగాను ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.అనంత రాములు జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ జిల్లా అధికార ప్రతినిధి ఆర్ . రాములు జిల్లా కోశాధికారి బి. రత్నం సలహాదారులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార పన్ను కట్టనందుకు వికారాబాద్ మున్సిపల్ లో షాపులకు తాళాలు వేసిన మున్సిపల్ అధికారులు...



సత్యమే వ జయతే.. వికారాబాద్ టౌన్ మున్సిపల్ కమీషనర్ గారి అదేశానుసారము వికారాబాద్ పట్టణం లోని వివిధ వ్యాపార సంస్థలకు సంబంధించిన పురపాలక సంఘం యొక్క వ్యాపార పన్ను తీసుకోనందున కమీషనర్ ఆదేశాల మేరకు షెట్టర్ లాక్ డౌన్ చేయడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి అన్నారు. ఇందులో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ ఏసుదాసు , ఎనివైరల్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్ మరియు జవాన్ -అశయ్య ,వినోద్ , బాబా , రాజు , శంకర్ , మహేందర్ , చిన్నయ్య ఉన్నారు.

## లంబాడి లపై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు ను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి





### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్,

సత్యమేవ జయతే మోమిన్ పెట్ :

వికారాబాద్ జిల్లా మోమీన్ పేట్ మండలంలో తహసీల్దార్ అఫిస్ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నీరసన గోర్ సేన లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినము, 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ - 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు. అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సం త్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది. అని అన్నారు,1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారి నెత్రు త్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభ ల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ %అశీ 108 శీట%1976)తేదీ :సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో స

క్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గారు గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. 24/07/2025 నా వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే







జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు ఈ కార్యక్రంలో గోర్ సేన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ నవీన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్,చిట్టంపల్లి తండా మాజీ సర్పంచ్ కాశిరం నాయక్, వడిత్యా రవీందర్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టేకులపల్లి మాజీ సర్పంచ్ దీప్లా నాయక్,గోపాల్ నాయక్, గుడుపల్లి గణపతి నాయక్, లచ్చనాయక్ తండా, చందర్ నాయక్, కాస్లాబది తండా రాజు నాయక్, బన్సీలాల్ నాయక్, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లు భూ భారతి రెవిన్యూ సదస్సు ల పెడింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కారం

### తహసీల్దార్ లకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.. అదేశం...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...

జిల్లా లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలింఛి పూర్తి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తహసిల్దార్లకు ఆదేశించారు.

సోమవారము కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్ల తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో అయన మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయీ లో పరిశీలించి డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను ఆదేశించారు..

రేషన్ కార్డు కోసము వచ్చిన ధర కాస్తును పూర్తి స్తా యీ లో పరిశీలించి అర్హత కలిగిన వారికే రేషన్ కార్డు వచ్చేలా చూడాలని, ఏ ట్టి పరిస్థితిలో అర్హత లేని వారికీ రేషన్ కార్డు వెళ్ళకుండా చూడాల్సిన బాద్యత తహసిల్దార్ల దేనని సూచించారు.

ఈ సమావేశం లో డి ఆర్ ఓ మంగి లాల్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డి ఓ వాసుచంద్ర , అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు...







## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మరియు సభ్యులు...

ఈ సందర్భంగా పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై స్పీకర్ తో చర్చించిన కమీషన్ చైర్మన్ విద్య బొదన చర్చ జరిగింది. విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ భేటీ అయ్యారు.



సత్యమేవ జయతే


## నల్లబెల్లి ఎమ్మార్వో కార్యాలయంలో మహిళా ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కల్పన**

**స్థానికంగా కలకలం రేపిన ఆత్మహత్యయత్నం**



సత్యమేవ జయతే - నర్సంపేట నర్సంపేట : వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎమ్మార్వో కార్యాలయంలో కలకలం రేగింది. జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కల్పన సోమవారం సాయంత్రం ఆఫీసులోనే తన వెంట తెచ్చుకున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే గమనించిన తోటి ఉద్యోగులు ఆమె చేతిలోని మందు డబ్బాను లాక్కొని, తహసీల్దార్ సొంత వాహనంలో నర్సంపేట లో నీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. అధికారుల వేధింపుల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక పని ఒత్తిడి కారణమా? అన్న చర్చ నల్లబెల్లిలో జోరందుకుంది. పూర్తి వివరాలు విచారణ అనంతరం ఘటనకు గల కారణాలు వెలుగులోకి రానున్నాయి.

## కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి మహిళ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన చికిత తానిపర్తి వచ్చే ఒలింపిక్స్‌లో పోటీ పడేలా ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు చెప్పారు.
కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌తో పాటు చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అభినందించారు.
ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన చేయాలని, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి భానుప్రసాద్ గారు ఎమ్మెల్యే విజయ రమణా రావు గారు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డి గారు ఇతర ప్రతినిధులు ఉన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న ఐజ మండల 30 పడకల ఆసుపత్రి

**- వైద్యం పైన నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.**

**- బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**- మద్యం తాగడానికి నిలయంగా మారిన ఐజ మండల 30 పడకల ఆసుపత్రి**

**- తక్షణమే ఐజ మండల కేంద్రంలోని 30 పడగల ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అని**

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**- ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించి, చిన్న చిన్న పనుల వలన ఆగిపోవడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయితే కూడా హాస్పటల్ వైపు చూడకపోవడం దుర్మార్గం.
ఈ 30 పడకల ఆసుపత్రి పూర్తయితే ఐజ మండల కేంద్రానికి గుండెకాయ లాగా పని చేస్తూ దాదాపు 70 గ్రామాల ప్రజలు నిత్యం ఐజకు వచ్చి వైద్యం కోసం వచ్చి పోతూ ఉంటారు.
ఇక్కడ సరైన వైద్యం లేకపోవడం వల్ల ఈ గ్రామాల ప్రజలు అందరు కర్నూల్ పోయే పరిస్థితి ఏర్పడడం చాలా బాధాకరం.
అదేవిధంగా ఈ హాస్పిటల్ ను ప్రజలకు అందుబాటులో అందుబాటులోకి తీసుకురాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానకి సిగ్గు చేటు.
శిథిలావస్థలో ఉంది. కట్టించిన గోడలు పగుళ్లు ఏర్పడడం జరిగింది. గబ్బిలాలకు నిలయంగా మారింది, మందు బాటిళ్లు, సిగరెట్ల త్రాగడానికి కూడా నిలయంగా మారింది పర్యవేక్షణ చేయకపోవడం ఇది జిల్లా యంత్రాంగానికి, ఇప్పుడున్నది రేవంత్ రెడ్డి సార్ గారికి మా ఆయన మచ్చ అని అన్నారు.
నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే హాస్పిటల్ ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మహేష్, చక్రవర్తి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ చేయొద్దు

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి**

**పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి**

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో మునిదేవుని పల్లి రైతులకు అండగా పోరాటం**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**

**- వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు**





సత్యమేవ జయతే - కొండాపూర్
కొండాపూర్ : తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి శాఖ విముక్తి కోసం జరిగిన పోరాటంలో 10 లక్షల భూమిని పంచారు. అట్లాంటి భూమిని స్ఫూర్తి తీసుకొని మునిదోనిపల్లిలో సర్వ నెంబర్ 92 లో గల సుమారు భూమి 293 ఎకరాల భూమిని 2007 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి.ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. గ్రామపంచాయతీ నోటీసు నోటీసు బోర్డులో రైతుల పేర్లు అవకతవకలు ఉన్నాయి.కబ్జాలల్లో ఉండి కాస్తులల్లో వారికి కూడా ఇష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు వారి కూడా ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యులు గోపాల్, శ్రీనివాస్, మానయ్య, రామచంద్రి, శీను,రైతులు కమల్ రెడ్డి,నర్సింలు,లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరికలు

**ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరికలు**

**- కాంగ్రెస్ లో చేరిన 70 కుటుంబాలు**

**- బీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్**

**- క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతున్న కాంగ్రెస్**

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా సోమవారం నాడు గాంధీ భవన్ లో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కు చెందిన 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి. వీరందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఇందిరమ్మ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి, సామాన్యులకు సైతం అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.




ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వర రావు, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్, నూతి సత్యనారాయణ, వడ్డే నారాయణ రావు, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక భారీ సమావేశం - అధికారమే లక్ష్యం

సత్యమేవ జయతే - శేరిలింగంపల్లి
శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన భారీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, బీసీలందరూ ఐకమత్యంతో ఏకం కావాలని, తమ విలువైన ఓట్లు తమ అభ్యర్థులకే వేసి గెలిపించుకుంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.
ప్రధాన అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణన్న కుమారుడు డా. అరుణ్ కుమార్, జాతీయ యువ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు, ఏఐసీసీ నేషనల్ జనరల్ సెక్రటరీ అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ టైగర్ నాగేందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు పాల్గొని ఉద్దేశపూర్వక ప్రసంగాలు చేశారు.
- సమావేశం నీరుషా బ్యాంకెట్ హాల్, రత్నాదీప్ సూపర్ మార్కెట్ 5వ అంతస్తు హాల్లో, పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉదయం 10.30 గంటలకు జరిగింది.
- సమావేశం ఎజెండా:
- బీసీలకు రాజకీయ అధికారం కోసం పోరాటం
- "మనమెంతో %–% మనకంత" నినాదం
- సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధన
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో కలిసి జేఏసి ఏర్పాటు
- బహుజన అధికార సాధన కోసం ఐకమత్య పోరాటం
- నాయకుల సందేశాలు
- ఆర్కే సాయన్న ముదిరాజ్
అతిథులను ఆహ్వానించి, బీసీలు చైతన్యం సాధించుకున్నప్పటికీ ఐకమత్యం లోపించిందని, అధికారం సాధించడమే అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు.



- భేరి రామచంద్ర యాదవ్
బీసీలు జెండాలు మోసి జైకొట్టి బానిసలుగా మిగలకుండా ఏకమై, అధికారం కోసం తమ ఓట్లను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.
- అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్
లోకల్ బాడీలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ స్థానాలు బీసీలు 50% వరకూ గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాలు ఎలా అధికారంలో ఉంటారో, అదే విధంగా బీసీలు కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సూచించారు.
- డా. అరుణ్ కుమార్
యువత, మహిళలు ఉద్యమంలో భాగం కావాలని కోరుతూ, గ్రామస్థాయిలో విద్యా లోపం, త్రాగునీరు, ఆహారం, ఉపాధి సమస్యలు బీసీలను వెనుకబాటుకు నెట్టాయని పేర్కొన్నారు. అధికారమే బీసీలకు శాశ్వత పరిష్కారమని అన్నారు.
- టైగర్ నాగేందర్ యాదవ్
పార్టీలకతీతంగా బీసీలు ఏకమై తమ అభ్యర్థులను గెలిపించాలని, గ్రామస్థాయి నుండి హైదరాబాద్ వరకు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.
- జగదీష్ గౌడ్
బీసీలు విభిన్న పార్టీలలో విడిపోయి ఉండటమే అధికారానికి దూరం కావడానికి కారణమని పేర్కొన్నారు. ఇకపై ఐకమత్యంతో పోరాటం చేసి అధికారం గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.
- ముగింపు
ఈ సమావేశంలో ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, మహిపాల్ యాదవ్, శంకర్ యాదవ్, గోపాలకృష్ణ, ముకుంద అన్న, లలిత రాణి, విజయలక్ష్మి, సంగమ్మా తదితర పెద్దలు, మహిళా నాయకులు, అభిమానులు, యువత పాల్గొని ప్రసంగాలు చేశారు.
"బీసీల ఐక్యతే అధికారం సాధనకు మార్గం" అన్న నినాదంతో వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

సత్యమేవ జయతే



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం హాజరై ఉత్తమ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ...

సమాజంలో అన్ని వర్గాలు గౌరవించే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి.

విద్యార్థిని ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దే శక్తి సామర్థ్యాలు కలిగిన ఉపాధ్యాయులే గురువులు. భవిష్యత్ తరాలకు జ్ఞాన సంపదను అందించే శక్తి సామర్థ్యాలు గురువులు సమాజానికి అందిస్తూ సమాజ నిర్మాణంలో వారి పాత్ర మరువలేనిది అని అన్నారు.

ఈ సందర్భంగా నడిగడ్డ జిల్లాలో నాణ్యమైన విద్యను అందిస్తూ అక్షర శాతాన్ని పెంచుతూ, బడుగు బలహీన వర్గాలు చదువు నేర్చుకునే విధంగా ప్రేరేపిస్తూ పదవ తరగతిలో పర్సంటేజ్ శాతాన్ని పెంచి రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘాల నాయకులు, ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీనియర్ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రెఫరీగా బాబు నాయక్



సత్యమేవ జయతే – అచ్చంపేటఅచ్చంపేట : మండలంలోని దేవులాతండాకు చెందిన క్రీడాకారుడు బాబు నాయక్ సీనియర్ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రెఫరీగా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని అఖిల భారత బాల్ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి వై. రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లో జరగనున్న 71వ సీనియర్ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ లో ఆయన రెఫరీగా బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఈ ఎంపికపై సంతోషం వ్యక్తం చేస్తూ, బాబు నాయక్ కృషి, ప్రతిభ ఫలితంగా ఈ గుర్తింపు దక్కిందన్నారు.

ఇది ఒక స్థానిక క్రీడాభిమానులకు గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ సమస్య -అధికారుల నిర్లక్ష్యం!





సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : నేటి పట్టణాల్లో ఒక పెద్ద సమస్యగా మారింది ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద వాహనాల పార్కింగ్. దాదాపు ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం తన స్వంత పార్కింగ్ స్థలాన్ని కల్పించకపోవడం వలన, రోడ్లపైనే వాహనాలు నిలిపివేయబడుతున్నాయి.

ఈ పరిస్థితి కారణంగా రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ జాం, ప్రమాదాలు పెరుగుతున్నా, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం దీనిని పట్టించుకోవడంలేదు.

ఆస్పత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు తప్పనిసరి అనే నిబంధన ఉన్నప్పటికీ, ఎటువంటి సదుపాయాలు లేకుండా అనుమతులు జారీ చేయబడిన దాఖలాలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

– వాహనదారులు ప్రశ్నిస్తున్నారు:

– రోడ్డుపై హెల్మెట్ పెట్టుకోలేదని, సీట్ బెల్ట్ పెట్టుకోలేదని, లైసెన్స్ లేదని వాహనదారులను తరచూ ఆపి జరిమానాలు వేస్తారు.

– అయితే అదే అధికారులు ఆస్పత్రుల ముందు రోడ్లపై నిలిచిన వాహనాలను ఎందుకు పట్టించుకోవట్లేదు?

– ఒకరికి ఒక రకం నిబంధనలు, మరొకరికి వేరే రకం నిబంధనలు ఎందుకు?

– పౌరులు డిమాండ్ చేస్తున్నారు:

“ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు పార్కింగ్ స్థలాలు కల్పించాలి. లేకపోతే అనుమతులను రద్దు చేయాలి. అందరికీ ఒకే రకమైన న్యాయం జరగాలి” అని.

## బీరం నర్సింగ్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మొండా డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఓబీసీ మోర్చా) బీరం నర్సింగ్‌రావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మండలి సభ్యులు సురేష్ రావల్ గారు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరద్ సింగ్ ఠాకూర్ గారు, మొండా డివిజన్ ఉపాధ్యక్షులు గోగికర్ రాజేష్ గారు, అకుల ప్రభాత్ గారు, జనరల్ సెక్రటరీ సంతోష్ గారు, మహేష్ గారు తదితరులు పాల్గొని నర్సింగ్‌రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి నర్సింగ్‌రావు గారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి, కార్యకర్తలందరూ ఆనందంగా పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంపై రోగులు ఆవేదన..

. సత్యమేవ జయతే – సంగారెడ్డి

సంగారెడ్డి : సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చే రోగులు, వారితో పాటు వచ్చిన అటెండర్లే వీల్‌చైర్లలో రోగులను కూర్చోబెట్టుకొని తీసుకెళ్తున్న దృశ్యాలు తరచుగా కనిపిస్తున్నాయి. సాధారణంగా ఈ విధి వహించాల్సిన వార్డ్ బాయ్‌లు సహాయం చేయమని అడిగితే, “మేము ఖాళీగా లేము, వేరే ఎవరైనా చూసుకోండి” అంటూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారని రోగుల అటెండర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోగుల తరపున ఆసుపత్రి సిబ్బంది అవసరమైన సహకారం అందించకపోవడంతో, అటెండర్లు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని వారు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ సరైన సహాయం అందకపోవడం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఈ నిర్లక్ష్యంపై ఆసుపత్రి నిర్వహణ తక్షణమే చర్యలు తీసుకోవాలని, రోగుల సేవలో ఉన్న వార్డ్ బాయ్‌లు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతున్నారు.



# కాంగ్రెస్ దురాశ వల్లనే యూరియ కష్టాలు

**- బిజెపి కాంగ్రెస్ యూరియ ఇస్తే,రైతులు రోడ్ల మీదికొస్తరా?**

**- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్**

సత్యమేవ జయతే – కాగజ్ నగర్,ఆసిఫాబాద్.

కాగజ్ నగర్,ఆసిఫాబాద్ : తెలంగాణలో రైతులకు యూరియా కష్టాలకు కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుల దురాశే కారణమని,వారి అత్యాశవల్లనే యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఈ రోజు కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు రైతులు యూరియా ఇవ్వాలని రోడ్డు పై బైఠాయించి నిరసన తెలుపుతుండగా,ప్రవీణ్ కుమార్ వారికి మద్దతుగా నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై,ఆగస్టు నెలలో టోకెన్లు ఇచ్చి ఇప్పటివరకు యూరియా పంపిణీ చేయకపోతే రైతులు ఏమై పోవాలని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనలో రోజంతా పొలాల్లో పనిచేసుకోవాల్సిన రైతులు,రోడ్ల మీద,ఆఫీసుల ముందు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ యూరియా ఇచ్చామని, కాంగ్రెస్ పార్టీ యూరియా సరఫరా చేస్తున్నామని అబద్ధాలు చెబుతున్నారని,యూరియ అందిన తర్వాత రైతులు రోడ్ల మీదికి ఎందుకొస్తారని ప్రశ్నించారు .కాంగ్రెస్ బిజెపి పార్టీలు అద్దాలతో రైతులను ఇంకెంతకాలం మోసం చేస్తారని నిలదీశారు.

రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయకుండా,కాంగ్రెస్ బిజెపి నాయకులు రూ.700లకు ఒక యూరియా బస్తా బ్లాక్ లో అమ్ముకుంటూ దందాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ బ్లాక్ దందాలో వచ్చిన డబ్బుల మూటలను రేవంత్ సర్కార్ ఢిల్లీకి పంపుతుందన్నారు.

యూరియా లారీ లోడ్ వచ్చినా,అది యూరియా కాదని అబద్ధాలు చెప్పడం వెనుక బ్లాక్ దందాలే కారణమన్నారు.కనీసం రైతులకు అధికారులు తాగునీరు,షామియానాలు వేయించకుండా అధికారులు కుట్రపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

యూరియా లారీలు వచ్చినా,మెషిన్స్ లేవని ఇవ్వడం లేదని,రైతులందరూ టోకెన్లు పట్టుకొని వచ్చారని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు యూరియా ఇచ్చేవారు ఇక్కడనుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు.టోకెన్లు పట్టుకొని వచ్చిన రైతులందరికీ అందుబాటులో ఉన్న యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులందరితో కలిసి కార్యాలయంలోకి వెళ్లి వెంటనే యూరియా సరఫరా ప్రారంభించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడి యూరియా ఇస్తామని అధికారులు ఒప్పుకున్నారని,అందరూ ఓపికగా యూరియా తీసుకోవాలని సూచించారు.కేసిఆర్ హయాంలో రైతులకు ఇలాంటి బాధలు ఎన్నడూ రాలేదన్నారు.బిఆర్ఎస్ రైతుల కంటికి నీరు రాకుండా సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకున్నదని గుర్తు చేశారు. మళ్లీ కేసిఆర్ పాలన వస్తేనే రైతులు సంతోషంగా ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్,లెండుగురె శ్యాం రావు,కొంగ సత్యనారాయణ, మండల కన్వీనర్ పార్వతి అంజన్న,నియోజకవర్గ యూత్ కన్వీనర్ కాశిపాక రాజు,గోలెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన వికలాంగులు వృద్ధులు

సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 8

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు వికలాంగుల చేయుత పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులు, హెచ్ఐవి బాధితులు, కండరాల క్షీణతతో బాధపడుతున్న బాధితులు, పెద్ద ఎత్తున హాజరై కలెక్టరేట్ ముట్టడి ధర్నాను విజయవంతం కై తరలివెళ్లారు. జహీరాబాద్ నియోజకవర్గం నుండీ

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ రాయికోటి నర్సిములు, ఎమ్మార్పీఎస్ కోహిర్ మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో వెళ్లారు. ఈ కార్యక్రమం లో కోహిర్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా నాయకులు రాంశెట్టి, వసీమ సావిత్రి, శోభ బిస్మిల్లా, వెంకట్ అంజయ్య, దిలీప్,విజయలక్ష్మి, పండారి,,నాయకులు తదితరులు భారీగా తరలివెళ్ళినారు.కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయూత పింఛన్ దారులు



సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 8

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు వికలాంగుల చేయుత పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులు, హెచ్ఐవి బాధితులు, కండరాల క్షీణతతో బాధపడుతున్న బాధితులు, పెద్ద ఎత్తున హాజరై కలెక్టరేట్ ముట్టడి ధర్నాను విజయవంతం కై తరలివెళ్లారు. జహీరాబాద్ నియోజకవర్గం నుండీ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ రాయికోటి నర్సిములు, ఎమ్మార్పీఎస్ కోహిర్ మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో వెళ్లారు. ఈ కార్యక్రమం లో కోహిర్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా నాయకులు రాంశెట్టి, వసీమ సావిత్రి, శోభ బిస్మిల్లా, వెంకట్ అంజయ్య, దిలీప్,విజయలక్ష్మి, పండారి,,నాయకులు తదితరులు భారీగా తరలివెళ్ళినారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష

మాడ్గుల: రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొల్కులపల్లి పంచాయితీ పరిధిలోని రాజీవ్‌నగర్ తాండకు చెందిన మేరావత్ శ్రీను అలియాస్ చరణ్ కు షాద్‌నగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20 ఏళ్ళ జైలు శిక్ష శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ నగర్‌కు చెందిన మేరావత్ శ్రీను అలియాస్ చరణ్ పై మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లో 2020వ సంవత్సరం జూన్ 16వ తేదీన అత్యాచారం కేసు నెం..66/2020 కింద సెక్షన్376(2), 376(3),323 ఐపీసీ అండ్ సెక్షన్ః 5,6 ఆఫ్ ఫోక్సో సెక్షన్ల కింద అప్పటి సీఐ సైదులు, ఎస్సై ఉపేందర్‌రావులు కేసు నమోదు చేశారు. షాద్‌నగర్ షాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జీ ఫర్ ట్రయల్ అండ్ డిస్పోజల్ ఆఫ్ రేప్ అండ్ ఫోక్సో కేసేస్ కోర్టు జడ్జీ ఆంజనేయులు సోమవారం ఈ కేసులో ముద్దాయిగా ఉన్న మేరావత్ శ్రీను అలియాస్ చరణ్‌కు 20 ఏళ్ళ జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సీఐ సైదులు, ఎస్సై ఉపేందర్‌రావు అడిషనల్ పీపీ శంకరాచారి, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు జాఫర్, నాగరాజులను సీఐ వేణుగోపాల్ ఈ సందర్భంగా అభినందించారు.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి

'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి



సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటీని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్దియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

# వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకుదపాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానడంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళఅటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ
ఫీజు చెల్లుబడేయ్యేది కదా
నల్ల గౌను పోలీసూ?
తిప్పి తిప్పి
నువ్ వాళ్ళు చదవమన్న
తీర్పు చదివి
కళ్ళు తుడుచుకుంటే
పోయిన మా నెత్తుటి ముద్దుబిడ్డ
డానియెల్ ప్రశ్న నీకెరుకవుతుందా?
భూమిని మాటాడనివ్వు
సత్యమేదో సూరీడు
ప్రకటిస్తాడు !

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డ పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్కాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

**సూత్రాలు ఎలా ఉన్నాయంటే?**

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి..

రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ూా %'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %––% నవల –నేజా – నేజ –లకోరీ –లకోరి – తేజీ –– తేజ' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి–అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే%ూా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'దు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిందులు ఉత్వలోపం పెండింధ్లు– డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు పెండిండ్లతో పెండ్లిళ్లతో పెండ్లిండ్లలో పెండ్లిళ్లలో–అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ూా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి. మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..

మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ూా% ఉదాహరణగా ఆది:–గడ–గెడ–గద్ద–గెద్ద–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్ట–మెట్ట, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు. మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి నడాననుంచి నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ూా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత– పెండల–కడ–పెండలాడ–పెండలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ 01 2సార్లు
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే
యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ 02
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే
వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ 03
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్
వ్యాసాయా విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే 04
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః
అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే 05
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే
యస్య స్మరణమాత్రేణ జన్మసం సార బన్ధనాత్ 06
విముచ్యతే న మ స్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే
ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే
శ్రీవైశంపాయన ఉవాచ
శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః 07
యుధిష్ఠిర శ్శాంతంనవం పునరే వాభ్యభాషత

**యుధిష్ఠిర ఉవాచ**

కి మేకందైవతం లోకే కింవా ప్యేకం పరాయణమ్ 08
స్తువంతః కం క మర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్
కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః 09
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్

**శ్రీ భీష్మ ఉవాచ**

జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్ 10
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః
తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్ 11
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ
అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్ 12
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్
బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తి వర్ధనమ్ 13
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్
ఏష మే సర్వధర్మాణాం ధర్మో ధికతమో మతః 14
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నర సదా
పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః 15
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్
పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళమ్ 16
దైవతం దేవతానాం చ భూతానాం యో వ్యయః పితా
యత స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే 17
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే
తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే 18
విష్ణో ర్నామసహస్రం మే శృణు పాపభయాపహమ్
యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః 19
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూత యే
విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః 20
ఛన్దో నుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః
అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః 21
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే
విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వర మ్ 22
అనేకరూప దైత్యాంతం నమామి పురుషోత్తమమ్
అస్య శ్రీవిష్ణోః దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య, శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ ఛన్దః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారయణో దేవతా, అమృతాంశూద్భవో భానురితి బీజం, దేవకీ నందన స్రష్టేటి శక్తిః, ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః, శంఖభృన్నన్దకీ చక్రీతి కీలకం, శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం, రథాంగపాణి ర క్షోభ్య ఇతి నేత్రం, త్రిసామా సామగా స్సామేతి కవచం, ఆనందం పరబ్రహ్మేతి యోనిః, ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బంధః, శ్రీ విశ్వ రూప ఇతి ధ్యానమ్, శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే
( కైంకర్యరూపే శ్రీ )సహస్రనామ జపే వినియోగః 23

**ధ్యానమ్**

క్షీరోదన్వత్ ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాలా క్లుప్తాసనస్థః స్ఫటికమణి నిభైః మౌక్తికైః మణ్డితా
శుభ్రై రభ్రై రదభ్రై రుపరి విరచితై ర్ముక్తపీయూషవర్షై :
ఆనందీ నః పునీయాత్, అరినళిన గదా శంఖపాణి ర్ముకుందః 24
భూః పాదౌ యస్యనాభిః వియదసు రనిలః చంద్రసూర్యౌచ నేత్రే
కర్ణావాశా శ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్య వాస్తేయ మబ్ధిః
అంతస్థం యస్య విశ్వం సురనర ఖగగో భోగి గంధర్వ దైత్యైః
చిత్రం రంరమ్యతే, తం త్రిభువనవపుషం విష్ణుం మీశం నమామి 25

**ఓం నమో భగవతే వాసుదేవాయ**

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృ ద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ 26
మేఘశ్యామం పీతకౌశేయవాసం శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం విష్ణుం వన్దే సర్వలోకైక నాథమ్
నమస్సమస్త భూతానాం ఆది భూతాయ భూకృతే
అనేకారూపరూపాయ విష్ణవే ప్రభ విష్ణవే 27
సశంఖచక్రం సకిరీటకుం డలం సపీతవస్త్రం సరసీరు హేక్షణమ్
సహారవక్షస్థ్సలశోభి కౌస్తుభం నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్ 28

# గురు దేవోభవ



తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.

తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.వేదవ్యాస మహర్షి పంచమ వేదంగా లోకానికి అందించిన మహాభారతంలో గురు వైభవాన్ని ప్రకటించే ఇతివృత్తాలు ఎన్నో కనిపిస్తాయి. జగద్గురువైన శ్రీకృష్ణుడే స్వయంగా సాందీపుని దగ్గర శిష్యునిగా విద్యాభ్యాసం చేయడం, కురు కుమారులు ద్రోణాచార్యుడి శిష్యరికంలో సాటిలేని యోధులుగా తయారవ్వడం, కేవలం గురుభక్తితో ఏకలవ్యుడు సాటిలేని మేటి విలుకాడుగా ప్రసిద్ధిపొందడం%ా% ఇవన్నీ ప్రాచుర్యం పొందిన కథలు. గురువైభవాన్ని ప్రకటించే మరో వృత్తాంతం మహాభారతం అరణ్యపర్వంలో ఉంది.

**యవక్రీతుడి వృత్తాంతం**

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ సహాధ్యాయులు. ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసి, సకల విద్యల్లోను పాండిత్యం సంపాదించారు. తపస్సుతో ఇద్దరూ మహర్షిత్వాన్ని సాధించారు. రైభ్యుడి కుమారులు కూడా తండ్రి చూపిన మార్గంలో సద్గురువును ఆశ్రయించి, వేదవేదాంగాలు అభ్యసించి, ఉత్తమ గుణాలతో శోభిల్లుతూ, అందరి ప్రశంసలు అందుకున్నారు. భరద్వాజుని కుమారుడు యవక్రీతుడు. ఉపనయనం జరిగిన క్షణం నుంచి, యవక్రీతుడు కేవలం తపస్సు ద్వారా సకల విద్యల్లో పాండిత్యం సంపాదించాలని భావిస్తుంటాడు. గురు శుశ్రూష ద్వారా విద్యాభ్యాసం చేయాలంటే ఎంతో సమయం పడుతుంది కాబట్టి, తపస్సు ద్వారా తేలికగా జ్ఞానం పొందవచ్చని అతని ఆలోచన. రైభ్యుడి కుమారులకు సమాజంలో దక్కుతున్న ఆదరణ ఇతనిలో మరింత మాత్సర్యాన్ని కలిగిస్తుంది. దీంతో యవక్రీతుడు ఇంద్రుడి గురించి, ఘోర తపస్సు చేశాడు.

'గురూపదేశం లేని విద్య మాత్సర్యాన్ని, అహంకారాన్ని పెంచుతుందని, ఈ ప్రయత్నం విడిచిపెట్టమని' వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఇంద్రుడు యవక్రీతుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తాడు. అయినా, అతను పట్టు విడిచిపెట్టడు. దీంతో, చేసేదిలేక ఇంద్రుడు యవక్రీతుడికి వేదాలను భాసింపజేస్తాడు. అహంకారం తగదంటూ భరద్వాజుడు యవక్రీతుడికి ఎన్నో జాగ్రత్తలు చెబుతాడు. కానీ, వర గర్వంతో విర్రవీగుతున్న యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమంలోకి ప్రవేశించి, మహర్షి కోడలిని చెరబట్టే ప్రయత్నం చేస్తాడు. దీంతో కోపించిన రైభ్యుడు యవక్రీతుడిని వధిస్తాడు. కొంతకాలం తర్వాత రైభ్యుని రెండో కుమారుడు దయతలచి, తన తపశ్శక్తితో యవక్రీతుడిని పునర్జీవితుణ్ని చేస్తాడు.

తన విద్యలు ఎందుకు నిష్ప్రయోజనం అయ్యాయని యవక్రీతుడు దేవతల్ని ప్రశ్నిస్తాడు. 'గురుముఖంగా నేర్చుకోకపోవటం వల్లే నీ విద్యలు ఫలించలేద'ని దేవతలు స్పష్టం చేస్తారు. ఇదీ గురువైభవం. ఈ భావాన్నే ప్రకటిస్తూ శ్రీనాథ మహాకవి 'గురువు నేర్పని విద్య గుడ్డివిద్య' అన్నాడు. మహాకవి కాళిదాసు 'శుశ్రూష స్వగురూన్' అంటూ 'గురు శుశ్రూష ద్వారానే విద్యలు నేర్చుకోవాల'ని చెప్పాడు.

**దీపకుడి గురుభక్తి**

కేవలం నిశ్చలమైన గురుభక్తితో శ్రీమన్నారాయణుని సాక్షాత్కారం పొందిన శిష్యలోక చక్రవర్తి దీపకుడు. వేదధర్ముడనే గురువు దగ్గర దీపకుడు విద్యాభ్యాసం చేస్తుంటాడు. వినయంతో, సకల శుభ లక్షణాలతో గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు. ఒకరోజు వేదధర్ముడు దీపకుడిని పిలిచి 'దీపకా! పూర్వజన్మలో నేను చేసిన రెండు పాపాలను పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు కాశీ క్షేత్రానికి వెళ్లాలి. ఆ పాపాలను ఆవహింపజేసుకున్నప్పుడు నా స్వభావం పూర్తిగా మారిపోతుంది. అత్యంత కఠినుడిగా మారిపోతాను. కుష్ఠ రోగం వస్తుంది. జుగుప్స కలిగించే రూపంతోపాటు అంధత్వం కూడా వస్తుంది' అంటాడు.

దీపకుడు 'మహానుభావా! ఆ సమయంలో తమకు సేవ చేసుకునే భాగ్యం నాకు అనుగ్రహించండి' అని గురువును వేడుకుంటాడు. ఇద్దరూ కలిసి కాశీ క్షేత్రానికి చేరుకుంటారు. వేదధర్ముడు పాపాలను ఆవహింపజేసుకుంటాడు.

అతిభయంకరమైన రూపం, కఠిన స్వభావం అతనికి సంప్రాప్తిస్తాయి. అన్నిటినీ తట్టుకుంటూ గురుసేవ చేస్తుంటాడు దీపకుడు. ఆ శిష్యుడు చేస్తున్న అనితర సాధ్యమైన గురుసేవకు మహదానందం పొందిన కాశీ విశ్వనాథుడు దీపకుడికి ప్రత్యక్షమై వరం కోరుకోమని అడుగుతాడు. ఆ సమయంలో నిద్రిస్తున్న గురువుకు పాదసేవ చేస్తుంటాడు దీపకుడు. 'తనకేమీ తెలియదని, గురువుగారు నిద్ర నుంచి మేల్కొనగానే, వారిని అడిగి చెబుతాన'ని విశ్వనాథుడికి బదులిస్తాడు.

వేదధర్ముడు నిద్ర నుంచి మేల్కొనగానే జరిగిందంతా వివరిస్తాడు దీపకుడు. 'మీ పాపాలు పోగొట్టమని విశ్వనాథుడిని అడుగుతానని, అందుకు అనుమతించమ'ని అభ్యర్థిస్తాడు. ఇందుకు వేదధర్ముడు ఒప్పుకోడు. ఎవరి పాపాలు వారే అనుభవించాలని, అప్పుడే పూర్తిగా కర్మఫలితం నశిస్తుందంటాడు. మర్నాడు దీపకుడు శివుడి సన్నిధికి వెళ్తాడు. కానీ, ఏ వరం కోరుకోడు. నిశ్చలంగా దైవాన్ని చూస్తూ నిల్చుంటాడు. దీపకుడి ఉన్నతమైన సాధనను మెచ్చుకున్న విశ్వనాథుడు, శ్రీమన్నారాయణుడి దగ్గరికి వెళ్లి, దీపకుని వృత్తాంతం చెబుతాడు. హరిహరులిద్దరూ దీపకుడికి ప్రత్యక్షమవుతారు.

'నారాయణా! మిమ్మల్ని నేనెప్పుడూ దర్శించలేదు. కనీసం స్మరించలేదు కూడా. నాకు ఎందుకు ప్రత్యక్షమయ్యార'ని దీపకుడు విష్ణుమూర్తిని ప్రశ్నిస్తాడు. అందుకు నారాయణుడు 'దీపకా! నీవు అచంచలమైన భక్తితో గురుసేవ చేస్తున్నావు. గురువు త్రిమూర్తి స్వరూపుడు. కాబట్టి, నన్ను అర్చించినట్టే. ఏం వరం కావాలో కోరుకో' అని స్వామి దీపకుడిని అడుగుతాడు. 'స్వామీ! ఎన్నటికీ తరగని అచంచలమైన గురుభక్తి నాకు ప్రసాదించమ'ని దీపకుడు నారాయణుడిని వేడుకుంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన నారాయణుడు అనేక వరాలు అనుగ్రహిస్తాడు. నిశ్చలమైన గురుభక్తితో తనతోపాటు తన గురువును కూడా తరింపజేసిన ఘనతను దీపకుడు సాధించాడు. గురువైభవానికి అసలైన నిదర్శనం ఇది.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ా% సమ తామూర్తి%ా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్య నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది. కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు-

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి.

ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేంద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.







# నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతి!

భారతీయులు నేపాల్ వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. కేవలం పాస్ పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని కాట్మండుకు విమానంలో వెళ్లాలంటే టికెట్ ధరలు రూ.10,000 నుంచి ఉన్నాయి. మూడు నెలల ముందు అయితే రూ.6,000 లభించే అవకాశం ఉంటుంది. బెంగళూరు, చెన్నై నగరాల నుంచి కూడా ఇంచుమించు ఇవే ధరలు ఉన్నాయి. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారానూ నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రైలు చార్జీ స్లీపర్ లో వెళ్లేందుకు సుమారు 500 రూపాయలుగా ఉంది. (ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని గమనించగలరు.) గోరఖ్ పూర్ లో దిగి కారు లేదా జీప్ లేదా బస్సులో నేపాల్ సరిహద్దు ప్రాంతమైన సునౌలి వరకు వెళ్లాలి. ఇందుకు సుమారు 3 గంటల సమయం పడుతుంది.

సరిహద్దు దాటి నేపాల్ లోకి ప్రవేశించిన తర్వాత తిరిగి జీపు మాట్లాడుకుని కాట్మండు చేరుకోవచ్చు.

బస్సులు కూడా అందుబాటులో ఉంటాయి. బస్సులో ప్రయాణానికి 9 నుంచి 12 గంటల సమయం పడుతుంది. చార్జీ 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఉంటుంది. వారణాసి నుంచి కూడా వెళ్లవచ్చు. రైల్లో వారణాసి చేరుకుంటే... అక్కడి నుంచి తిరిగి సునౌలికి చేరుకోవాలి. అక్కడి నుంచి నేపాల్ లోకి ప్రవేశించి కాట్మండుకు వెళ్లవచ్చు.

**ధరలు తక్కువే**

నేపాలీ రూపీ విలువ భారతీయ కరెన్సీతో పోలిస్తే 62 పైసలతో సమానం. ఒక రోజు విడిదికి 400 రూపాయల స్థాయి నుంచి హొటల్స్ ఉన్నాయి. మంచి హొటల్లో బస చేయాలంటే 800 రూపాయల వ్యయం చేయాల్సి ఉంటుంది. నేపాల్లో ఖాట్మండు మినహా మిగిలిన ప్రాంతాల్లో 500 రూపాయల నోట్లు మార్పిడి చాలా కష్టం. పర్యటనకు ఖర్చయ్యే మొత్తాన్ని నేపాలీ రూపాయల్లోకి మార్చుకోవాలి. అందులోనూ 10, 20, 50 రూపాయల నోట్ల రూపంలోనే దగ్గర ఉంచుకోవడం నయం. బస్సుల్లో నిలబడేందుకు కూడా చోటు ఉండదు కనుక ట్యాక్సీలను మాట్లాడుకోక తప్పదు. ట్యాక్సీల్లో ప్రారంభ చార్జీ 200 నేపాలీ రూపాయలు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 45 రూపాయలు వసూలు చేస్తారు. ఒక రోజు పర్యటనకు గాను సుమారు 2 వేల నుంచి రెండున్నర వేల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా. భోజనం ధర సుమారు 150 రూపాయలు. వాటర్ బాటిల్ 30 రూపాయలు.

**ప్రపంచంలో ఎత్తయిన (8వేల మీటర్లు దాటిన) పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలోనే ఉన్నాయి. దీంతో పర్వతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్ని దేశాన్ని సందర్శించాలంటే...**

**టూర్ ప్యాకేజీలు**

థామస్ కుక్ నాలుగు రోజుల కాట్మండు పర్యటన ప్యాకేజీని 15 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను, విమానయానం, అల్పాహారం, హొటల్లో బస, సైట్ సీయింగ్ సదుపాయాలు కల్పిస్తారు. యాత్రా సంస్థ డా జ్లిం గ్ నే పా ల్ పేరుతో ఏడు రోజుల టూర్ ప్యాక్ ను 37 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను విమానం లేదా రైలు ప్రయాణ చార్జీలను పర్యాటకులు స్వయంగా భరించాల్సి ఉంటుంది. విమానాశ్రయం నుంచి తీసుకెళ్లి హొటల్లో బస, సందర్శక క్షేత్రాలను చూపించడం, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్ వసతులకే ప్యాకేజీ పరిమితం. కాట్మండులో మూడు రాత్రులు, ఫొఖారాలో రెండు, చిత్వాన్ లో ఒక రాత్రి విడిది ఉంటుంది.

**నేపాల్లో చూడాల్సినవి...**

పరమశివుడు స్వయంభువుగా కొలువైన ఉన్నదే పశుపతినాథ్ దేవాలయం. కాట్మాండులో బాగ్మతీ నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలోకి హిందువులకు మాత్రమే ప్రవేశం. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శన కూడా పర్యటనలో భాగం చేసుకోవాలి. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది.

జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఓ పెట్టెలో లభించినది ఇక్కడేనన్నది ఓ నమ్మకం. గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు (జైన మతస్థుల చివరి తీర్థంకరుడు), కూడా జానక్ పూర్ లో నివసించినట్టు చరిత్ర. ఇక్కడి రాజప్రాసాదంలో జానకీదేవి మందిరాన్ని కూడా చూడవచ్చు.

ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న ఫొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం వాహ్వా అనిపిస్తుంది. కాట్మాండ్ కు సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేడిగా, తియ్యగా, మసాలాతో కూడిన చియా పానీయాన్ని ఒక్కసారైనా రుచిచూడాల్సిందే. ఇది నేపాల్ జాతీయ పానీయం.

ఎవరెస్ట్ (8,848 మీటర్లు), కాంచన్ జంగ (8,586 మీటర్లు), లోట్సే (8,516 మీటర్లు), మకాలు (8,485 మీటర్లు), చోఓయు(8,201 మీటర్లు), దౌలగిరి (8,167 మీటర్లు), మనస్లు (8,163), అన్నపూర్ణ (8,109 మీటర్లు) వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని చూసి వచ్చేందుకు అనువుగా రవాణా వసతులు కూడా ఉన్నాయి.

10 రోజుల అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాప్యులర్. సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఇక్కడ ట్రెకింగ్ కు అనుకూలం. ట్రెక్కింగ్ అంటే దూరంగా జరిగే వారు కూడా ఒకసారి నాగర్ కోట్ ను సందర్శిస్తే పర్వతారోహణ చేయాలని ఉబలాటపడతారు. అలాగే, నేపాలీ రాజ కుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. 2008 వరకు నేపాల్ రాచరిక పాలనలో ఉంది. నారాయణ్ హితి ప్యాలస్ దీనికి కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం ఇది మ్యూజియంగా సందర్శకులకు కనువిందు చేస్తోంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. దీనితోపాటు స్వయంభునాథ్ స్తూపం బౌద్ధులకు సంబంధించి ప్రముఖ ప్రదేశంగా ఉంది. స్వయంబునాథ్ స్థూపాన్ని 20 కిలోల బంగారం తొడుగుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. దర్బార్ స్క్వేర్, రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఉన్నాయి. ఇక అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. 1,700 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న లాంగ్ టాంగ్ నేషనల్ పార్క్ పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వ ృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. మొత్తానికి నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతిగా మిగులుతుంది.









# పర్యాటకులకు సియాచిన్ గ్లేసియర్ స్వాగతం

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్ గ్లేసియర్. లడఖ్ లో సుందరమైన ప్రదేశమైన సియాచిన్ క్షేత్రంకు పర్యాటకులను అనుమతించనున్నారు.

సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి కుమార్ పోస్ట్ వరకు ఉన్న ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరువనున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. లడఖ్ పర్యాటక రంగం అభివ ృద్ధికి ఎక్కువ అవకాశముంది. లడఖ్ కు వివిధ ప్రాంతాలతో ఉన్న కనెక్టివిటీ వల్ల పెద్ద సంఖ్యలో పర్యాటకులు లడఖ్ కు వచ్చే అవకాశాలున్నాయని రాజ్ నాథ్ ట్వీట్ చేశారు.

చైనా, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం సియాచిన్ గ్లేసియర్.

రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న ప్రాంతం కావడంతో ఇక్కడికి సాధారణ ప్రజలు వెళ్లే అనుమతి లేదు. ఇప్పటిరకు సైన్యానికి కావాల్సిన సామాగ్రిని చేరవేసేందుకు ఎంపిక చేయబడ్డ కొందరు కూలీలు, కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాధారణ పౌరులు కూడా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.



సత్యమేవ జయతే



# తమిళనాట.. తెలుగు రుచుల ఊట






పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది.

పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చుతున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!




ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే..

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలా%ౌా%ఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ౌా%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను. అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లు%ౌా% ఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అనుభవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

అదే నా ఆశ సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించినఆత్మసంతృప్తి ఉండదు.




# సౌరశక్తి విజేత సూర్యుడు



మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. ఓూర్యుడు మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. పెళ్లి కారణంగాఇంటర్మీడియట్ మధ్యలోనే ఆగిన చదువును కొనసాగిస్తూనే.. వ్యాపారంలో అడుగుపెట్టింది. 'బ్రైట్ సొల్యూషన్స్'తో సంప్రదాయ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నది. ఆ సౌర వెలుగుల ప్రస్థానం ఆమె మాటల్లోనే..

నాకంటూ ఓ గుర్తింపు కావాలని.. నాదైన భవిష్యత్ ఉండాలని ఈ రంగాన్ని ఎంచుకున్నా. నాకు సోలార్ పవర్ గుర్తింపునిచ్చింది. ఒక ప్రయత్నంలో విఫలమైతే.. ఇంకో పనిలోకి మారిపోకుండా అక్కడే మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ప్రతి ప్రయత్నంలో కొత్తపాఠం నేర్చుకుంటే తప్పక సక్సెస్ అవుతాం. అదే నా విజయ రహస్యం. ప్రతిరోజూ కొత్తగా తీర్చిదిద్దుకుంటూ నన్ను నేను మార్చుకున్నా. నేను హైదరాబాద్‌లో ఉంటూ పిల్లల చదువు, సోలార్ వ్యాపారం చూసుకుంటున్నాను. నాలాగే మా ఆయన కూడా ఊళ్లో తనకు ఇష్టమైన వ్యవసాయం చేస్తున్నారు. నా భర్త కుదుముల శేఖర్ రెడ్డి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను.

నేను వ్యవసాయ కుటుంబంలో పుట్టాను. ఇంటర్మీడియట్ పరీక్షలకు ముందే పెళ్లి పీటలెక్కాను. చదువు మధ్యలోనే ఆగిపోయింది. అత్తగారిదీ వ్యవసాయ కుటుంబమే. నాకు సేద్యం పట్ల ఆసక్తి లేదు. ఇంకా చదవాలనిపించింది. కానీ కుటుంబ బాధ్యతల వల్ల సాధ్యం కాలేదు. నా కొడుకు కొంచెం పెద్దవాడైన తర్వాత చదువు మీద ఆసక్తి పెరిగింది. డిస్టెన్స్‌లో బీఏ చేశాను. కాలేజీకి వెళ్లి ఎంఏ ఎకనామిక్స్ చదివాను. తర్వాత బీఎడ్, ఎమ్మెస్సీ సైకాలజీ కూడా పూర్తి చేశాను. నేను ఎంఏ చదివిన కళాశాలలోనే కొంతకాలం గెస్ట్ లెక్చరర్‌గా పని చేశాను.

**బడి కోసం..**

బీఎడ్ చదివాను కాబట్టి విద్యార్థికి ఎలాంటి చదువులు అవసరమో నాకు తెలుసు. కానీ, అలాంటి చదువు చెప్పే స్కూళ్లు మా కల్వకుర్తి చుట్టుపక్కల లేవు. నేను మంచి బడి కోసం వెదకడం మొదలుపెట్టాను. మొత్తానికి, హైదరాబాద్ దగ్గర్లో ఉన్న ఓ స్కూల్లో మా వాడిని చేర్పించి, హాస్టల్‌లో ఉంచాను. అలా మూడేండ్లు గడిచాయి. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరిగితేనే మంచిగా ఉంటారని చదివాను. బిడ్డను నా చేతుల మీదుగా పెంచలేకపోతున్నందుకు బాధగా అనిపించింది. నాతోనే వాడూ ఉండాలని హైదరాబాద్ వచ్చాను. బాబు చదువు చూసుకుంటూ ఇక్కడే ఉన్నాను. ఊళ్లో ఉంటూ మా ఆయన వ్యవసాయం చేస్తున్నారు.

**భవిత వైపుగా..**

హైదరాబాద్ వచ్చేనాటికి నాకంటూ ఓ లక్ష్యం ఉంది. జ్యూట్ బ్యాగుల తయారీ లేదా సోలార్ ఎనర్జీ వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నాను. ఈ రెండిటిలో ఏదో ఒకటి నా టార్గెట్. వ్యాపారం కంటే ముందు మార్కెట్ గురించి తెలుసుకోవాలనుకున్నాను. మొదట మా అబ్బాయి చదివే స్కూల్‌లోనే ఉద్యోగంలో చేరాను. అడ్మిషన్లు చూసేదాన్ని. పేరెంట్స్‌కి, మేనేజ్‌మెంట్‌కి మధ్య కోఆర్డినేటర్‌గా వ్యవహరించేదాన్ని.

ఏడాది తర్వాత ఆ ఉద్యోగం మానేశాను. ఐటీసీలో సీఎస్ఆర్ విభాగంలో చేరాను. పాఠశాల పిల్లలకు స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించడం, ఘన వ్యర్థాలను వేరు చేయడం ఎలాగో నేర్పించడం నా పనులు. కొన్నాళ్ల తర్వాత ఆ ఉద్యోగం కూడా మానేశాను. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను పూర్తిగా స్టడీ చేశాను. ఆ రోజుల్లోనే.. మా పొలం పక్కనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఆ పవర్‌ను పవర్ గ్రిడ్‌కి అమ్మేవాళ్లు. అది చూసిన తర్వాత సోలార్ పవర్ పట్ల మరింత ఆసక్తి కలిగింది. 'ఇదే నా భవిష్యత్' అని నిర్ణయించుకున్నాను.

అంత సులభం కాదు

సోలార్ విద్యుత్‌కు సంబంధించిన సాంకేతిక విషయాలు ఇంటర్నెట్‌లో తెలుసుకున్నాను. జనం అవసరాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. మార్కెట్‌లో పరిస్థితులు అధ్యయనం చేశాను. ఆ తర్వాతే 'బ్రైట్ సొల్యూషన్స్' ప్రారంభించాను. సోలార్ పవర్‌కు భవిష్యత్ ఉందని అంగీకరించేవారే కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా అవకాశం ఇచ్చేవారు కాదు. అయినా నేను ఆగిపోలేదు. మూడు నెలలు ప్రయత్నిం చాను. ఏదో ఎన్జీవో అటవీ ప్రాంతంలో ఒక భవనాన్ని నిర్మించింది. దానికి సోలార్ విద్యుత్ మేలని చెప్పాను. దీనివల్ల వైరింగ్ కష్టాలు తప్పుతాయి. ఆర్థికంగా భారం తగ్గుతుంది. కరెంటు బిల్లు ఉండదు.

కేవలం నా మాటలు నమ్మి ఆ ప్రాజెక్ట్ ఇచ్చారు. మంచి క్వాలిటీతో అనుకున్న సమయానికి సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాం. వాళ్లు చాలా సంతోషించారు. ఆ అవకాశం ఇచ్చినవాళ్లే అభిమానంతో ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సిఫారసు చేశారు. ఆ కంపెనీ నిర్మించే విల్లాలన్నిటికీ సోలార్ వాటర్ హీటర్ల ఆర్డర్ వచ్చింది. దీంతో బ్రైట్ సొల్యూషన్స్ గురించి నలుగురికీ తెలిసిపోయింది. ఇప్పుడు, అడగకుండానే ఆర్డర్లు వస్తున్నాయి. నెలకు అయిదు వేల రూపాయల కంటే ఎక్కువ విద్యుత్ బిల్లు చెల్లించే వాళ్లంతా సోలార్ ప్యానల్స్‌ను అమర్చుకుని గ్రిడ్‌తో అనుసంధానమైతే ఆర్థికంగా ఎంతోమేలు. పాఠశాలలు, హాస్పిటల్స్ విద్యుత్ ఖర్చు తగ్గించుకోవచ్చు. వ్యవసాయ భూముల్లో, సేద్యానికి పనికిరాని భూముల్లో సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి పవర్ గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ఈ కొత్త అవకాశాల వైపుగా చాలా మంది అడుగులేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల రాకతో కరెంట్ బిల్లు తగ్గించుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..





ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ౌా% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.